


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబర్ 1, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-



## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నూతన చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియుుమితులు కానున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా నియామక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఉన్న ఎం.మహేందర్‌రెడ్డి పదవీకాలం ఈ నెల 3వ తేదీతో ముగుస్తోంది. ఆ తర్వాత బుర్రా వెంకటేశం బాధ్యతులు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నాలుగో చైర్మన్‌గా బుర్రా వెంకటేశం నిలవనున్నారు. ఆయన వయసు 62 ఏళ్లు పూర్తయ్యే వరకు లేదా ఆరేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. పదవీ విరమణ చేసిన అధికారులను టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తే... సంస్కరణలు తీసుకురావడం, అమలు చేయడానికి తగిన సమయం ఉండదన్న ఉద్దేశంతో బుర్రా వెంకటేశంను సీఎం రేవంత్‌రెడ్డి ఎంపిక చేశారని అధికార వర్గాలు చెబుతున్నాయి.





# రైతు సంక్షేమం కాంగ్రెస్ పేటెంట్

## నాడు ఉచిత విద్యుత్ నుంచి నేటి బోనస్ దాకా తెచ్చింది మేమే

- చర్చిద్దాం.. మోదీ వస్తారా? కేసీఆర్ వస్తారా?: రేవంత్ సవాల్
- లగచర్లలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చిచ్చుపెట్టారు
- వారి మాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు వెళ్లారు
- మీ కుట్రలు, కుతంత్రాలకు నేను బెదిరేవాడిని కాదు..
- తోడేళ్లు, పులులు ఎన్నో చూశా.. మానవ మృగాలు మీరెంత?
- కేసీఆర్ చేసిన రుణమాఫీ మిత్తీలకే పోయింది
- మేం తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
- పాలమూరు జిల్లా కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తామని వెల్లడి
- రైతు పండుగ ముగింపు సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు


నా ప్రాంత అభివృద్ధి, 25 వేల మంది యువతకు ఉపాధి కోసం కొడంగల్‌లో పారిశ్రామిక వాడ నిర్మించాలనుకున్నా. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లగచర్లలో చిచ్చుపెట్టి అధికారులపై దాడులు చేయించారు. వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు వెళ్లారు. మీ కుట్రలు, కుతంత్రాలకు నేను బెదిరేవాడిని కాదు. తోడేళ్లు, పులులు ఎన్నో చూశా.. మానవ మృగాలు మీరెంత? నేను ఆనాడే చెప్పాను వాళ్లని నమ్మొద్దని. లగచర్లలో కేసులు ఎదుర్కొంటున్న వారు నా దగ్గరకు వస్తున్నారు. ఒక్క కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉంది. మా పారిశ్రామిక వాడ కోసం 1,300 ఎకరాలు ఉండొద్దా? నాడు అధికారులపై దాడులు చేసి ఉంటే సాగర్ వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా? అభివృద్ధి కోసం కొందరు నష్టపోక తప్పదు.

- సీఎం రేవంత్‌రెడ్డి



## కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ సభ.. తెలంగాణకు అమిత్ షా: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 6న బహిరంగ సభ ద్వారా ప్రజలకు వెల్లడించనున్నట్లు చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీ ఆఫీసులో శనివారం మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. హామీల అమలులో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యింది. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్లు లేవు. గత ప్రభుత్వం పరీక్షలు నిర్వహించిన వాటికి వీళ్లు భర్తీ చేశామని చెప్తున్నారు. అరకొర రుణమాఫీ చేసి మొత్తం పూర్తి చేశామని చెప్తున్నారు. రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసేలా ఉద్యమం చేయాలి. కొత్త రక్తం పార్టీలో చేరబోతుంది. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కొత్త నాయకత్వం రాబోతుంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి నాయకత్వం వచ్చేలా కమిటీలు వేయాలి. తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని ప్రధాని మోదీ తెలిపారు. మీరు ధైర్యంగా ముందుకి వెళ్ళాలని ప్రధాని మాకు భరోసా ఇచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో ముందుకు వెళ్తాం. రేపు బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేస్తాం. అసెంబ్లీ, జిల్లాలా వారీగా ఛార్జ్‌షీట్ తయారు చేసి విడుదల చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై డిసెంబర్ 6న సరూర్ నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. సభ ద్వారా కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలను వివరిస్తాం. సభకు బీజేపీ జాతీయ నేతలు హాజరవుతారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా లేదా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యే అవకాశం ఉంది' అని చెప్పుకొచ్చారు.



## ఉసూరు మనిపించిన రైతు పండుగ

### అసెంబ్లీలో కాంగ్రెస్ పాలనను ఎండగడతాం: హరీశ్



## మతపరమైన ఉద్రిక్తతలపై తక్షణ చర్యలు తీసుకోండి

### ప్రధానికి విశ్రాంత ఉన్నతాధికారుల లేఖ

### మాజీ సీఈసీ, ఢిల్లీ మాజీ ఎల్జీ సంతకం

## పెంచుకుంటున్నవారికే దత్తత ఇవ్వొచ్చు కదా?

- ఇందుకు చట్టబద్ధంగా ఉన్న అవకాశాలను పరిశీలించండి
- పెంపుడు తల్లిదండ్రులు చేసుకున్న అర్జీలపై నిర్ణయం చెప్పండి: హైకోర్టు
- 15 మంది చిన్నారుల విషయంలో శిశు సంరక్షణ కమిటీకి కోర్టు ఆదేశం
- పిల్లల్ని బలవంతంగా స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు లేదని వ్యాఖ్య
- చిన్నారులను తీసుకోవడానికి రక్తం పంచిన తల్లిదండ్రులు ముందుకురాలేదు..
- ఈ విషయాన్ని శిశు సంరక్షణ కమిటీ పరిగణనలోకే తీసుకోలేదని ఆక్షేపణ



హైదరాబాద్, నవంబరు 30 : పిల్లలకు ప్రేమ పంచడానికి కన్న తల్లిదండ్రులే కావాలా? అక్కున చేర్చుకొని, గోరుముద్దలు తినిపించి.. ఏడిస్తే లాలించి ఓదార్చేవారినెవర్నయినా చిన్నారులు తమ కన్నవారిగానే భావిస్తారు. కొన్నాళ్లకు వారి ఎడబాటును ఆ చిన్నారులు గానీ, ఆ చిన్నారుల ఎడబాటును పెంచినవారు గానీ భరించలేరు. చట్టబద్ధమైన దత్తత కాదంటూ పిల్లలను పెంచుకుంటున్న తల్లిదండ్రుల నుంచి లాగేసుకొని.. దూరంచేస్తే అది ఆ చిన్నారులకు, పెంచుకున్నవారికీ గుండెకోత కాకపోతే మరేమిటి? తమవారు కనిపించకపోవడంతో పొద్దస్తమానం ఏడుస్తూ గడుపుతున్న ఆ చిన్నారులను కన్నవారైనా దయతలిచి అక్కున చేర్చుకుంటే కొన్నిరోజులకు ఆ పసిగుడ్లు పెంపుడు తల్లిదండ్రులను మరిచిపోయేవారేమో! అయితే పేగు తెంచుకొని పుట్టారన్న మమకారం కూడా లేకుండా చిన్నారులను తీసుకునేందుకు ఆ తల్లిదండ్రులు తిరస్కరించారు. మరి.. ఆ చిన్నారుల పరిస్థితి ఏమిటిప్పుడు? ఇదంతా కూడా అక్రమ మార్గంలో పిల్లలను కొనుగోలు చేశారనే ఆరోపణల మీద ఆర్నెల్ల క్రితం

(మిగతా 2వ పేజీలో)




## చెన్నై జలదిగ్బంధం

### తమిళనాట తుఫాను బీభత్సం..
### స్తంభించిన జనజీవనం
### చెన్నై విమానాశ్రయం మూసివేత..
### విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

చెన్నై, నవంబరు 30 : ఫెంగల్ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు తమిళనాడు రాజధాని చెన్నైని ముంచేశాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం రాత్రి వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి ప్రధాన ప్రాంతాల్లో సైతం ఎటుచూసినా చెరువులు, నదుల్లా కనిపిస్తున్నాయి. టి.నగర్ తదితర ప్రాంతాలు సైతం జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నగరంలో ప్రభుత్వ రవాణా స్తంభించింది. కొన్నిచోట్ల రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో పాదచారులు సైతం తిరగలేని పరిస్థితి

(మిగతా 2వ పేజీలో)



# దేవరకొండలో లేబర్ ఆఫీస్‌కు తాళం

- ప్రభుత్వ కార్యాలయానికి తాళం వేసిన ప్రభుత్వ అధికారి
- కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో తాళం
- ఫీల్డ్ వర్క్‌కు వెళ్లడానికి తాళం వేశారంటూ వివరణ
- అటెండర్ విధులు నిర్వర్శిస్తున్న జూనియర్ అసిస్టెంట్






దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో సహాయ కార్మిక (లేబర్ ఆఫీసు)కార్యాలయానికి తాళం వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి దేవరకొండ పట్టణంలోని స్థానిక సహాయ కార్మిక కార్యాలయంలో పనిచేసే అధికారులు అటెండర్ కార్యాలయానికి హాజరు కాకుండా విధులకు డుమ్మా కొట్టి వారి ఇష్టరాజ్యాంగ కార్యాలయాలకు తాళం వేసి కార్యాలయ గేటుకు ఫీల్డ్ వర్క్ అనే పేపర్ను అతికించారు. ఇదేంటని వివరణ కోరుదామని కార్యాలయ అధికారిని చరవాణి ద్వారా వివరణ కోరగా వారు స్పందించలేరు. గత మూడు నాలుగు రోజులుగా కార్యాలయానికి సంబంధిత అధికారి కార్యాలయ అటెండర్ విధులకు హాజరు కాకుండా ఫీల్డ్ వర్క్ లో ఉన్నామని వచ్చిన వారిని మభ్యపెడుతూన్నారు. ముఖ్యంగా గురువారం నాడు ఏకంగా కార్యాలయానికి తాళం వేసి ఫీల్డ్ వర్క్ లో ఉన్నామనే పేపర్ను అంటించి కార్యాలయానికి తాళం వేశారంటే ఆ ఉద్యోగులు ఎంత ప్రబుద్ధులో వారికే తెలియాలి మరి. మూడు నాలుగు రోజులుగా కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ యం. వెంకటయ్య కార్యాలయానికి తాళం వేసేది ఆయనే తాళం తీసేది ఆయనే. ఆచార్యమేమిటంటే విధులకు హాజరు కాకుండా అటెండర్ ఎక్కడని అడిగితే సదరు అధికారులు అతను ఈరోజు పనిలోకి రాలేదంటూ మాటను దాట వేస్తూ వారి ఇష్టానుసారంగా ఫోన్లో సంభాషిస్తున్నారు. ఇదే విషయమై జిల్లా అధికారి కార్మిక కార్యాలయాల కమిషనర్ ను చరవాణి ద్వారా వివరణ త్వరగా వారు చరవాణి ద్వారా స్పందించకపోగా పలుమార్లు ఫోన్ చేసిన తీయకపోవడం గమనార్హం. ఇదే విషయమై కార్యాలయ అధికారి తో చరవాణి లో మాట్లాడగా ఫీల్డ్ వర్క్ లో ఉన్నామని గురువారం నాడు సంబంధిత కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య సెలవు దినములో ఉన్నాడని బయట ఫీల్డ్ వరకు వెళ్లేందుకు కార్యాలయానికి తాళం వేసినట్లుగా అధికారి అమర్యాదగా దురుసు ప్రవర్తనతో మాట్లాడడం జరిగింది. అధికారి మాట్లాడుతూ ఫీల్డ్ వరకే ముఖ్యమని అందుకనే కార్యాలయానికి తాళం వేసామని ఫోన్లో సంభాషిస్తూనే ఫోన్ కట్ చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం పనిచేయాల్సింది పోయి కార్యాలయాలు అందుబాటులో ఉండకుండా ఫీల్డ్ వర్క్ అని చెప్పి కార్యాలయాలకు తాళం వేశారంటే వారి యొక్క పనితీరు ఎలా ఉందో వారి ఉన్నత స్థాయి అధికారులకే తెలియాలి మరి..

### ఉన్నతాధికారుల సహకారాలతో అధికారుల ఇష్టారాజ్యం

కార్యాలయంలో పనిచేయాల్సిన అధికారులే సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో లేకపోవడం వారి ఇష్టానుసారంగా ఫీల్డ్ వర్క్ అని చెప్పి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం పట్ల ప్రశ్నించిన వారిపై మాటను దాటవేస్తూనే మీకెందుకు చెప్పాలంటూ దురుసు నానుడితో ప్రవర్తించడం కూడా వారికి చెల్లింది. జిల్లాస్థాయి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారుల ఉన్నత స్థాయి అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు ఏమీ బాగాలేదు.

### ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులపై చేసుకున్న చర్యలు ఎన్ని

ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులు నామమాత్రంగా కార్యాలయాలకు హాజరవుతూ వారు చేపట్టాల్సిన విధులను సమయానుసారం చేపట్టకుండా ఉన్నతాధికారుల ఆశీర్వాదాలతో వారి ఇష్టానుసారంగా పనిచేయడం ప్రభుత్వ అధికారులకు చెల్లింది. గడచిన కాలంలో విధులకు హాజరు కాకుండా విధుల పట్ల నిర్లక్ష్యం గురించి అధికారులకు కార్యాలయాల్లో అందుబాటులో ఉండని అధికారులకు ప్రజల కోసం పనిచేయని అధికారులను జిల్లా స్థాయి ఉన్నతాధికారులు మండల స్థాయిలో పనిచేసే అధికారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు ఏ కోశాన కనబడటం లేదు. సమాజంలో ఉన్నత స్థాయి అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తిస్తే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండే అవకాశం ఉంది కాబట్టి ఇలా అలసత్వం ఊహిస్తున్న అధికారులపై మొండి వైఖరి వహిస్తున్న అధికారులపై జిల్లా స్థాయి ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే రానున్న రోజులలో ప్రజలు మండల స్థాయి అధికారులు ను నమ్మని ప్రజలు ఉన్నతాధికారులను కూడా నమ్మేస్థితిలో ఉండకపోవచ్చు.

---

ఘనంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## బద్దం ధనుంజయ గౌడ్ జన్మదిన వేడుకలు

**గౌడ కులస్తుల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం**
**గౌడ జాతి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న: గౌడ ముద్దుబిడ్డ బద్దం**

**విశిష్ట సేవా భూషణ్ బద్దం ధనుంజయ్ గౌడ్ జన్మదినం సందర్భంగా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ స్పెషల్ స్టోరీ.**



ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగు సాహిత్య కళా పీఠం విశిష్ట సేవా భూషణ్ ,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్దం ధనుంజయ్ గౌడ్ జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి నాగోల్ లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బద్దం ధనుంజయ్ గౌడ్ కార్యాలయంలో ప్రముఖ వ్యాపారులు. ప్రముఖ నాయకులు. తెలంగాణ గౌడ సంఘం నాయకులు కలిసి. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం గౌడ జాతి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు అని, అనునిత్యం గౌడ కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేస్తూ తాటి చెట్టు పై నుండి పడి గాయాల పాలైన గౌడ సమాజం కోసం సేఫ్టీ మూకులు అందించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో " నీరా" సెంటర్లను ఏర్పాటు చేయాలని, గౌడ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ, తెలంగాణలోని గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలని ప్రజాప్రతినిధులుగా ఎదగాలని ప్రతి సమావేశంలో పత్రికా ప్రకటనలతో గౌడ జాతి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తారని బద్దం ధనుంజయ గౌడ్ ను కొనియాడారు. నాగోల్ స్థానిక నాయకులు మాట్లాడుతూ బద్ధం ధనుంజయ్ గౌడ్ (ధనం అన్న ) నాగోల్ లో నిర్వహించే మహనీయుల జయంతిలు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తారని, వినాయక చవితి నవరాత్రు ఉత్సవాలకు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు, గ్రామ దేవతల ఆలయాలకు, కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంలో ముందుంటాడని అన్నారు ఏ పండుగలు వచ్చిన ఉత్సవాలు ఘనంగా జరగాలని ఆర్థిక చేయూతనిస్తారని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా గౌడ కుటుంబాలలో వెలుగులు నింపుతూ తను కలకాలం నిండా నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు

---

## ఫోర్త్ సిటీ గా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో కలసపాటి డెవలపర్స్ వారి

# గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్‌లో కేవలం 9.999/ధరలో

## పేద మధ్యతరగతి ప్రజలకు అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**1 గుంట నుంచి 6 గుంటల వరకు 15 రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో అందిస్తున్న ఏకైక సంస్థ కలసపాటి డెవలపర్స్**






వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) మహేశ్వర మండలం మనసాన్ పల్లి సమీపంలో కలసపాటి డెవలపర్స్ వారి గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వారు ఆర్థికంగా బలపడడమే లక్ష్యంగా 9.999/ధరకే కలసపాటి డెవలపర్స్ వారు ఫామ్ ల్యాండ్ ప్రారంభించారు. ఫోర్త్ సిటీగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఈ గ్రీన్ ఫీల్డ్స్ ఫార్మ్ ల్యాండ్ ఏర్పాటుచేసి. అతి తక్కువ ధరకే అందిస్తున్న సంస్థ కలసపాటి డెవలపర్స్. ఈ ప్రాంతంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు 1) శ్రీశైలం నుంచి తిమ్మాపూర్ రోడ్డు వరకు 200 ఫీట్ల రోడ్లు,2) ఔటర్ రింగ్ రోడ్ 12 కిలోమీటర్ల సమీపంలో, 3) విప్రో సెర్చ్ కి అర కిలోమీటర్ దూరంలో, 4) మన్నాన్పల్లి క్రాస్ రోడ్ కి 2 కిలోమీటర్ల దూరంలో,5) గచ్చిబౌలి ఇటు ఎల్బీనగర్ నుంచి 35 నిమిషాల్లో రావచ్చని తెలిపారు. 6) మహేశ్వరం పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడం 7) ఆధ్యాత్మిక ఆంజనేయ స్వామి ఆలయం కు అర కిలోమీటర్ దూరంలో. 8) శ్రీశైలం హైవేకి కొత్తూరు హైవేకి మధ్యలో ఉన్న ఈ గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో 15 రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో అందిస్తున్నామని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని కలసపాటి డెవలపర్స్ సి ఎం డి రామకృష్ణారావు (ఆర్.కె) కంపెనీ డైరెక్టర్స్ మార్కెటింగ్ ఏజెంట్లు ప్రజలకు తెలిపారు




# శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా ప్రకటించాలి

## టీజేఎస్




మిర్యాలగూడ, నవంబర్ 30:- (వార్త మిర్రర్) తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి ,విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, టీజేఎస్ జిల్లా నాయకులు డాక్టర్ నరసింహ చారి శనివారం నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్లో ఉన్న శ్రీకాంతాచారి విగ్రహము ముందు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరినారు. విద్యార్థి జన సమితి జిల్లా నాయకులు సైదా మాట్లాడుతూ.. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని "తెలంగాణ యూత్ డే" గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 11 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించింది. గత పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉంది. తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావాలి. అలాగే, గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించుకోవాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదయ్య, బి అనిల్, డి సతీష్ , జి నరసింహ, వినోద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెలని కలిసిన భూ బాధిత రైతులు

**-ఫోర్త్ సిటీ రోడ్డు నిర్మాణం కొరకు తమ భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పిన రైతులు**

**రైతులకు ఇష్టం లేకుండా ప్రభుత్వం ముందడుగు వేయకూడదు**

**రైతులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుంది - శ్రీరాములు అందెల**



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 30

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని ఫ్యూచర్ సిటీ కొరకు వేయబోతున్నటువంటి 300 ఫీట్ల రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులు ఈరోజు లిబిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ని నియోజకవర్గ కార్యాలయంలో కలిసి వారి ఆవేదన తెలిపారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులు శ్రీరాములు తో మాట్లాడుతూ తమ భూములు ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఇవ్వబోమని దాదాపుగా 1900 కుటుంబాలు తమ భూమిని కోల్పోతున్నారని అందులో అందరూ కూడా చిన్న సన్న కారు రైతులని పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడే కుటుంబాలని, ఇట్టి రోడ్డు కోసం తమ భూములు ప్రభుత్వానికి ఇచ్చినట్లయితే తామంతా రోడ్డున పడతామని, తమ భూమి కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా నిలబడాలని వారు శ్రీరాములు కి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పూర్తిగా రైతుల పక్షాన అండగా ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇష్టం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయకూడదని తెలిపారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దు అని త్వరలోనే రంగారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ లికేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ని, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి ఇట్టి విషయంపై చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని, అలాగే జాతీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ వారికి కూడా మీ యొక్క ఆవేదన తెలియజేస్తామని, ఇట్టి విషయం పైన తాను ఎంతవరకైనా రైతుల పక్షాన పోరాడుతానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్ మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

# నూతన కానిస్టేబుళ్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంకిత భావంతో పనిచేయాలి

**స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా ఇవ్వాలి. విధులను నిజాయితీతో నిర్వర్తించాలి:**

**రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్**





నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ లోని పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన కానిస్టేబుల్ లకు సిపి గారి దిశానిర్దేశం విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్ గారు ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. రాచకొండ నుండి 265 సివిల్ 466 ఏఆర్ కలిపి మొత్తం 731 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు కమీషనరేట్ లోని వివిధ స్టేషన్లకు కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధి ,కారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లు అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో రాచకొండ పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమ విశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింత మంచి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డిసిపి పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, మహేశ్వరం డిసిపి సునీత, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డిసిపి 1 మనోహర్, డీసీపీ ఎస్ఓటి 2 మురళీధర్, అడిషనల్ డిసిపి సీ.ఎస్.డబ్ల్యూ వెంకట్ రెడ్డి, అడిషనల్ డిసిపి శ్యాంసుందర్, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, హెడ్ క్వార్టర్ ఏసీపీలు ఇమాన్యుల్, సురేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా తప్పించాలి

## తమిళనాడు తరహా మేలు స్టేట్ టీచర్స్ యూనియన్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేస్తూ మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతల నుండి పూర్తిగా తప్పించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం రాయికల్ మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ మాట్లాడుతూ తమిళనాడు తరహాలో ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా నిర్వహించే సెంట్రలైజ్డ్ కిచెన్ మాదిరిగా రాష్ట్రంలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని వారు సూచించారు. ఏ ప్రమేయం లేని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం ద్వారా నాణ్యమైన భోజనం అందదని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నాణ్యతను కోరడం లో అర్థం లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ కు బహిరంగ మార్కెట్ ధరలకు పొంతన లేకపోవడంతో నాణ్యత లోపిస్తున్నదని అన్నారు. ఉపాధ్యాయుల కమిటీలు కాకుండా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు అలాగే తల్లితండ్రుల కమిటీ ల ద్వారా పర్యవేక్షణ గావిస్తే మధ్యాహ్న భోజన నాణ్యత మెరుగుపడే అవకాశం ఉందన్నారు.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ, రాయికల్ మండల శాఖ అధ్యక్షులు విద్యామణి కృష్ణ , ఆడెపు రాజ శేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30తేదీ 30.11.2024న రాయికల్ పురపాలక సంఘము కౌన్సిల్ సాధారణ సమావేశము గౌరవ చైర్మన్ శ్రీ మోర హన్మాండ్లు అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశములో పట్టణములో పారిశుద్ధ్య నిర్వహణ మరియు ప్రగతిలో ఉన్న నిధుల పనుల గురించి కౌన్సిల్ సభ్యులు చర్చించినారు. పట్టణములో టియూఎఫ్ఐ డిసి నిధులతో ప్రారంభించిన సి.సి. డ్రెయిన్లు, రోడ్ల పనుల గురించి సంబందిత ఇంజనీరింగ్ అధికారులచే సమీక్షించారు. టియూఎఫ్ఐ డిసి నిధులతో ప్రారంభించని పనుల స్థానములో అత్యవసరమైన పనులయిన సి.సి. డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణ చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు. తెలంగాణ ప్రభుత్వం రేపటి నుండి 09.12.2024 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలని ఇట్టి కార్యక్రమములో గౌరవ కౌన్సిల్ సభ్యులు అందరూ భాగస్వాములు కావాలని చైర్మన్ కోరినారు. ఇట్టి సమావేశంలో (18) అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించినారు.ఇట్టి సమావేశములో మున్సిపల్ కమీషనర్ ఎ.జగదీశ్వర్ గౌడ్,కౌన్సిలర్, వైస్ చైర్పర్సన్ శ్రీమతి గండ్ర రమాదేవి,కౌన్సిలర్లు శ్రీ కన్నాక మహేంధర్, శ్రీ మారంపెల్లి సాయికుమార్, శ్రీ తురగ శ్రీధర్ రెడ్డి, శ్రీ వల్లకొండ మహేష్, శ్రీమతి అన్వరీ బేగం, శ్రీమతి కల్లెడ సునీత, శ్రీ మ్యాకల కాంతారావు, శ్రీమతి మ్యాకల అనురాధ, కోఆప్షన్ సభ్యులు శ్రీ మహమ్మద్ మెరాజొద్దీన్, మేనేజర్ బి. వెంకటి, ఏ.ఈ సి.వి. ప్రసాద్, మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఐటీ మంత్రి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 30మహేశ్వరం నియోజకవర్గంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పలు అభివృద్ధి పనులను మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి, బడంగ్ పేట కార్పొరేషన్లలో ప్రైమరీ హెల్త్ సెంటర్, మరియు ఆర్.సి ఐ రోడ్డు నుండి ఎయిర్పోర్ట్ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పీసీసీ కార్యదర్శి ఎలిమెటి అమరేందర్ రెడ్డి జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్, హలీం తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన మార్గం: బిడా. రాజు

మిర్యాలగూడ, నవంబర్ 30 :-( వార్త మిర్రర్)దేశాభివృద్ధికి సామాజిక అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన పరిష్కార మార్గమని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. శనివారం స్థానిక మిర్యాలగూడలోని ప్రకాష్ నగర్ లో గల నీరజ పాఠశాలలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ రాజు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నప్పటికీ సమాజంలో ఇప్పటికీ మూఢనమ్మకాలు పట్టిపీడిస్తున్నాయని విద్యావేత్తలు శాస్త్రజ్ఞులు స్పందించి దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ముఖ్యంగా హారపదార్థాల విషయములో అనేక అపోహలు అనుమానాలు ఉన్నాయని వంకాయ తిన్న ఆపిల్ తిన్నా రెండు సమానమేనని ఏ రకమైన కూరగాయలు గాని మనిషికి హాని చేయవని అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర నాయకులు జె. కొండల్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రాజు,వైస్ ప్రిన్సిపల్ సైదులు,డైరెక్టర్ రమేష్,మట్టయ్య సీనియర్ లెక్చరర్ రాపోలు శ్రీధర్,పాఠశాల ఉపాధ్యాయులునాగు, శ్రీను, వంశీ, శృతి, తేజస్విని, రమణ, షాహీన్, రమాదేవి, పాల్గొన్నారు.



# నాణ్యత పరిశుభ్రత పాటించి విద్యార్థులకు భోజనం అందజేయాలి

## కస్తూర్బా గాంధీ పాఠశాల/ కళాశాల ను తనిఖీ చేసిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 30 ==

మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం కొత్తగూడ కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్థితిగతులను పరిశీలించి విద్యార్థులతో మాటామంతి నిర్వహించిన లిబిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యత పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా టాయిలెట్లు ఇతర పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని అధికారులను ఆదేశించారు విద్యార్థులారా మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేను నీకు అండగా ఉంటా ఎప్పుడైనా నాకు ఫోన్ చేయండి అంటూ తన ఫోన్ నెంబర్ ని విద్యార్థులకు అందజేశారు సదుపాయాల గురించి అడిగి మరి తెలుసుకున్నారు భోజనశాల అందులో వంట సామాగ్రి అందజేస్తున్న అన్నం మరియు కూరగాయలు బియ్యాన్ని మరియు ఇతర సామాగ్రిని ఎమ్మెల్యే పరిశీలించారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దున్నపోతుల గండి లిఫ్టును పూర్తి చేసి రైతాంగానికి సాగు,తాగు నీరు అందిస్తాం

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ,నవంబర్ 30 :- (వార్త మిర్రర్)మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవలపల్లి మండలంలో నిర్మాణ దశలో ఉన్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలిసి పరిశీలించారు.దున్నపోతుల గండి లిఫ్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది లోగా రైతులందరికీ సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేయాలి అని అధికారులను ఆదేశించారు..కాంట్రాక్టర్లు కూడా ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా వారికి నిధుల కొరత లేకుండా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి వారి యొక్క సహకారంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ప్రగతి స్కూల్ లో వింటర్ కార్నివాల్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల లో వింటర్ కార్నివాల్ పేరిట నర్సరీ నుండి రెండవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...విద్యార్థులకు శీతాకాలం గురించి వివరించారు. ఈ శీతాకాలంలో పగటి సమయం తక్కువగా ఉండి మరియు రాత్రి సమయం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ సీజన్ చాలా ఆరోగ్యకరమైన పండ్లు మరియు కూరగాయలను తెస్తుందనీ, ప్రజలు తాజా ద్రాక్ష, యాపిల్స్, క్యారెట్లు, కాలీఫ్లవర్, జామ మరియు మరిన్ని తినడానికి అవకాశం పొందుతారనీ. ఇంకా, ఈ సీజన్‌లో చాలా అందమైన పువ్వులు వికసిస్తాయని అన్నారు. అదే విధంగా శీతాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధరించాల్సిన దుస్తువుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలే శేఖర్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి దేవాలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిది మండలం లోని వివిధ దేవాలయాల కమిటి సభ్యులతో ఎస్ఐ సి హెచ్. సుదీర్ రావు సీసీ కెమెరాల పై అవగాహన సదస్సు నిర్వంచినారు. ఇట్టి కార్యక్రమంలో సీసీ కెమెరాల ఆవశ్యకతను ఎస్ఐ వివరించారు. ప్రతి దేవాలయం ఆవరణ లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించి నారు. సిసి కెమెరాల ఏర్పాటు చేయటం వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయవచ్చునని సూచించినారు.



## శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక అర్చనలు అభిషేకాలు

### కార్తీక మాసం సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ

దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో ని స్థానిక పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా కొలవతీరిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలోని చివరి శనివారం పురస్కరించుకొని తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు అర్చనలు ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు గోపాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చనలు అభిషేకాలు నిర్వహిస్తామని ఈ దేవాలయానికి కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారు తెలిపారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి కోరికలు తీర్చే అంజనేయ స్వామిగా పిలవబడుతున్నారని వారు తెలియజేశారు. అనంతరం మహా అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సమడం శ్రీనివాసులు, కంచి శ్రీశైలం, చెరుపల్లి బాలరాజు, పాలెపు అనంత రాములు, వనం చంద్రమౌళి, కిరణ్,శివ,తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.




## బోయిన్ పల్లి పల్లవి మోడల్ స్కూల్లో సందడిగా 28వ వార్షిక క్రీడోత్సవ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30... పల్లవి మోడల్ స్కూల్ బోయిన్ పల్లి పాఠశాల ప్రాంగణంలో 28వ, వార్షిక క్రీడాదినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రెసిడెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కృష్ణ కుమార్ మహేశ్వరి, కరాటే కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమ ఆటలతో, పాటలతో, నృత్యాలతో, యోగా విన్యాసాలతో, స్కౌట్స్, గైడ్స్ స్కిట్ తో, డ్రిల్, టెడ్ టాక్ షో లతో తమ యొక్క ప్రతిభను కనబరుస్తూ అందరినీ అలరించారు. క్రీడల ద్వారా ఏకాగ్రత పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని కృష్ణ కుమార్ మహేశ్వరి తన ప్రసంగం ద్వారా తెలిపారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తన ప్రసంగం ద్వారా తెలిపారు. పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమరయ్య ప్రసంగిస్తూ క్రీడలు ప్రతి మనిషిలో ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇస్తా అన్నారు. క్రీడల జీవితంలో సాటి లేనివిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పల్లవి మోడల్ స్కూల్ బోయిన్ పల్లి ప్రిన్సిపల్ రేణు చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ పూజ సక్సేనా, రీతూ సింగ్, ఆకుల రజిని, మరియం, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడ ల్లో ఎంతో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సంవత్సరానికి రోలింగ్ ట్రోఫీను గోదావరి హౌస్ ప్రథమ స్థానంలో, కావేరి హౌస్ ద్వితీయ స్థానం ను కైవసం చేసుకున్నారు. పల్లవి మోడల్ స్కూల్ బోయిన్ పల్లి అకాడమిక్ విద్యతో పాటు, వివిధ అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి అధికారులు

### రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



పీ. ఏ.పల్లి నవంబర్ 30 వార్త మిర్రర్ ::

విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ పి. ఎ పల్లి మండల కార్యదర్శి దున్న రవి అన్నారు శనివారం నాడు రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా పి. ఎ పల్లి మండల కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు.గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనల పై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఎస్ఎఫ్ఐ నాయకులు ఇద్ది రాములు, బుస రాజు రాము,ప్రకాష్, మహేష్, రాకేష్, శివ పాల్గొన్నారు.

# దేవరకొండ లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్

### రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఫుడ్ పాయిజన్

### ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ పాఠశాల

### రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి




దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ :రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలల్లో ,మోడల్ స్కూల్స్,కేజీబీవీపీ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ దేవరకొండలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.... నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తానని ప్రగల్బాల్ పలికి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్ లో కేజీవీబీలలో తరచుగా ఫుడ్ పాయిజన్ జరిగి దాదాపు ఇప్పటికి 52 మంది విద్యార్థులు మరణించడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 942మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై ,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం వారిపట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి జరుగుతున్న సంఘటనలపై స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా హాస్టల్స్ కనీస సౌకర్యాలను కల్పించాలని ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని .రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దాంతోపాటు హాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించాలని, పెంచిన మెస్ బిల్లులని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని డిమాండ్ చేయడం జరిగింది లేకపోతే భవిష్యత్తులో విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు ఉదృతంగా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, యూఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ సోభన్, పల్లె కిరణ్, నాయక్ సిద్దార్థ్, అరవింద్,చరణ్,అఖిల్,శ్రీకాంత్,సాయికుమార్, సంతోష్, కార్తీక్ తదితరులు ఉన్నారు

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ సీఎం,అధికారులు

### ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్




కొండ మల్లేపల్లి నవంబర్ 30 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయడం జరిగింది. అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుంద న్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ ఘటనలు పెరుగుతున్నాయి. వారికి పెట్టే ఒక్కపూట భోజనం కూడా సరిగ్గా అందించడం లేదు. పాఠశాలల్లో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ఎవరి దయా దాక్షిణ్యాలతో అమలు చేస్తున్నది కాదు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రకటించే పథకం అంతకన్నా కాదు. అది విద్యార్థులు జీవించే హక్కులో భాగంగా వచ్చిన విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్నభోజన పథకం తీసుకొచ్చామని చెబుతున్న పాలకులు, ఇది ఇది వారి హక్కు అని తెలుసుకోవడంలో విఫలమవుతున్నారు. రాష్ట్రంలో 27 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 23లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో 80 శాతం మధ్యాహ్న భోజన లబ్ది పొందుతున్నారు. ఇంతమంది విద్యార్థుల ఆకలి తీర్చడానికి 52 వేల మందికి పైగా వంట కార్మికులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలు, పర్యవేక్షణలో ఎన్నో సమస్యలు తలెత్తుతు న్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతులైన వంటగదులు, వంట పాత్రలు, తాగునీరు లేని పాఠశాలలెన్నో ఉన్నాయి. పాఠశాలకు బియ్యం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరఫరా చేస్తే.. పప్పు, నూనె, కూరగాయలు, గుడ్లు వంటి వాటిని ఏజెన్సీవారు కొనుక్కొంటున్నారు. ఈ ఘటనల నుండి ప్రభుత్వం ఇప్పటికైనా నివారణా చర్యలు తీసుకోవాలి. విద్యావ్యవస్థ బలోపేతానికి తగిన నిధులు కేటా యించడం, రోజువారీగా ప్రభుత్వం ఇస్తున్న మెనూ అమలయ్యేలా చూడటం, ఈ పర్యవేక్షణ కోసం అవసరమైతే.. ప్రత్యేకంగా అధికారులను నియమించడం చేయాలి. సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలి. బలహీన వర్గాలు చదువుతున్న ఈ విద్యా సంస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించకపోతే ఫుడ్ పాయిజన్ ఘటనలు భవిష్యత్తులోనూ పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి ఘటనల వల్ల విద్యార్థులు చదువుకోవాలన్నా, వారి తల్లిదండ్రులు పాఠశాలల్లో చేర్పించాలన్నా సంశయించే పరిస్థితి వస్తుంది. విద్య అంటే బరువు కాదని, భవిష్యత్తుకు భరోసా అనే చైతన్యాన్ని సమాజానికి కలిగించాలి. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. లేని పక్షం లో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో చేస్తాం అని ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఠాగూర్ మురళి కార్తీక్ కేతావత్ సాయికుమార్ లక్ష్మణ్ చరణ్ అంజి వెంకట్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండుగ కార్తీక మాస వనభోజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

### కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ... మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ఇతర ప్రముఖులు






సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30.... తార్నాక కమ్మ సేవ సంఘ ఆధ్వర్యంలో 3వ కార్తీక వన భోజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంశనివారం వైభవోపేతంగా నిర్వహించారు. సుమారు 1000 మంది తార్నాక చుట్టు పక్కల ప్రాంతము నుంచి హాజరయ్యారు. ఉదయం ఉసిరి పూజ కార్యక్రమ%శీ%తో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10 గంటలకు కార్యవర్గ సభ్యుల అంతా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమము ప్రారంభంచారు. విఘ్నేశ్వర స్తుతి అనంతరం అడుసు మిల్లి చిట్టి వీరమ్య అందరిని అలరించినారు. ఎఫ్ టిపి సంస్థ విద్యార్థుల తో తమ భరతనాట్య ప్రదర్శనతో ఏంతో అలరించినారు. వీర మాచినేని పగడయ్య పాఠశాల విద్యార్థినులచే కుచిపూడి నాట్యముతో, లలిత సంగీతతో అలరించారు. కుచిపుడి నాట్య గురువు కుమారి లక్ష్మీప్రసన్న నాట్యానికి సభ్యులంతా ఆనందంతో పరవశించారు. మంధ రాజేశ్వర రావు తమ ఆధ్యాత్మక కీర్తనలతో సభను అలరించారు. ఈ సభాకార్యక్రమ%శీ%లో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ తో పాటు జెట్టి కుసుమ కుమార్, టీటీడీ మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, గూడూరు సత్యనారాయణ, కిలారు దిలీప్, అప్పసాని రాజేష్, ముప్పు వెంకన్న చౌ ద రి,అడుసు మిల్లి శ్రీనివాస్, మండన రమ, గౌరవ కార్యాదర్శి వందన సమర్పణలో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో తార్నాక కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు వల్లభనేని వీరభద్రయ్య, ఉపాధ్యక్షురాలు మన్నే నాగ మల్లేశ్వరి, ప్రధాన కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి తలసిల సీతారామయ్య, కోశాధికారి కిలారు రమేష్, సభ్యులు గొర్రెపాటి జగదీశ్వర రావు, కావూరి నరసింహారావు, అడుసుమిల్లి చిట్టి వీరయ్య, మాదాల రాధాకృష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పట్టించుకోకుంటే ఆందోళనలు

### బిజెపి




మిర్యాలగూడ, నవంబర్ 30:-( వార్త మిర్రర్)ఎస్సి ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాలలో ఎలుకలుండటం దారుణమని బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్ మోహన్ విమర్శించారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ వసతి గృహాలలో కనీససౌకర్యాలు లేవని నాసిరకం ఆహారమందిస్తున్నారని ఆరోపించారు. నాణ్యమైన ఆహారమందించనందుకు తరచు విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆరోపించారు. వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన సేవలందించే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట ఓబీసీ ప్రచార కార్యదర్శి చిలుకూరు శ్యాం, నియోజకవర్గ కన్వీనర్ సైదులు, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొడ్డు సోములు, యాదగిరి, వి. కొండలు, వై.నాగరాజు, జిల్లా నాయకులు బంటు గిరి, యువజన మోర్చ నాయకులు అజయ్, మనిలాల్ నాయక్ లున్నారు.

# కెసిఆర్ పాలనలో ఆదర్శంగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు

## కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులు అస్తవ్యస్తం

## జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30

బీఆర్ఎస్ గురుకులల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాయకల్ మండలం అల్లీపూర్ గ్రామం లోని బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన కోసం బి ఆర్ ఎస్ నాయకులతో కలిసివెళ్తున్న సందర్భంగా పాఠశాల గేట్లకు తాళం వేసి పాఠశాల ఆవరణంలోకి వెళ్లకుండా గేట్లకు తాళం వేసినందుకు గేట్ల ముందు కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసి, అనంతరం ప్రహరీ గోడ నిర్మాణం పనులు పరిశీలించి విద్యార్థుల వసతులు మరియు మధ్యాహ్న భోజనం ను పరిశీలించి వారి యొక్క సమస్యలు తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 36 మంది విద్యార్థులు చనిపోయారు, దాదాపు 500 మంది విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యారు.ఇలా 36 మంది విద్యార్థుల మరణాలకు కారణం రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు.గురుకులాల్లో పేద పిల్లల ప్రాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో లో రక్షణలేదు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నాసిరకమైన భోజనాన్ని పిల్లలకు పెట్టడంతో వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల విద్యావ్యవస్థను రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోంది.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రితెలంగాణలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లల సంక్షేమం ఎవరికీ పట్టనట్టు గా ఉందన్నారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా గురుకుల పాఠశాలల్లో చదువుకునేందుకు అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ కలిపి 1,022 గురుకులాలను నెలకొల్పింది. అందులోనూ అత్యంత వెనకబడిన, అనాథ బాలలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేసి విద్యాప్రవేశాలను కల్పించింది. డిగ్రీ వరకు ఉచితంగా ఉన్నతవిద్యను అందించింది.అట్టడుగువర్గాల్లో అక్షరకాంతులను నింపుతూ, నవ, విద్యాతెలంగాణ నిర్మాణానికి బాటలు వేసింది..!కెసిఆర్ పరిపాలనలో గురుకుల పాఠశాలల్లో పిల్లలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు గురుకులాల్లో చదువుకునే ఒక్కో విద్యార్థిపైన లక్షా 20 వేలు ఖర్చు చేసి ఉన్నత విద్యను అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్, మాజీ సర్పంచులు నీరటి శ్రీను, కొంపెల్లి రాజమౌళి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, నాయకులు మోర వెంకటేశ్వర్లు, అనుమల్ల మహేష్, కంటే గంగారాం , మండల మైనార్టి సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు జగదీష్ , సంజీవ్, ముదం శ్రీను, జలపతిరెడ్డి, రాజారెడ్డి , ఆశాలు, బలరాం, రెండ్ల రాజం, బక్కన్న, శ్రీను, కోరపు రాజం, చంద్ర గౌడ్, మల్లయ్య , రాజేశం పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి, అధికారులు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం




మిర్యాలగూడ నవంబర్ 30:- (వార్త మిర్రర్) విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, అధికారులు పట్టించుకోవడంలేదని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన, నల్లగొండ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ అన్నారు.శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకం కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురవుతున్నారన్నారు. వరుస ఘటనలపై సిఎం బాధ్యత వహించాలన్నారు. ఫుడ్ పాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి న్యూమన్ ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, అఖిల్, బన్నీ, బిస్మిల్లా, సూర్య, సైదులు, కార్తీక్ పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన పోరాడుతాం సబితా ఇంద్రారెడ్డి

## -69 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 30 == మహేశ్వరం నియోజకవర్గంలోని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి కృషితో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చలువతో నియోజకవర్గంలోని అధిక జనాభా గల ప్రాంతాలలో అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గంలోనే 13బస్తీ దవఖానాలు 09 అర్బన్ హెల్త్ సెంటర్లు ఇప్పటికే 06 ప్రారంభించడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరైన 03 అర్బన్ హెల్త్ సెంటర్లకు ఒక్కొక్క అర్బన్ హెల్త్ సెంటర్కు ఒక కోటి 43 లక్షల రూపాయల నిధులు సాంక్షన్ ఇవ్వడం జరిగిందని అట్టి పనులు నేడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు శనివారం మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్జలపల్లి మున్సిపాలిటీ తుక్కుగూడ మున్సిపాలిటీ నియోజకవర్గ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలాంటి అవస్థలు పడవద్దని సబితా ఇంద్రా రెడ్డి గారి ముందుచూపు ప్రోత్బలంతో ఇప్పటికే 13 బస్తీ దవాఖానాలు అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరు కాగా 6 ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని అంతేకాకుండా జల్పల్లి మున్సిపాలిటీలో 30 బెడ్ల ఆస్పత్రి మంజూరు అయి సాంక్షన్ రావడం జరిగిందని బడంగ్పేట్ 100 బెడ్ల ఆసుపత్రి ఏర్పాటు కోసం మంజూరు అయినా సాంక్షన్ కోసం ప్రభుత్వం దగ్గర పెండింగ్లో ఉన్నది అని పేర్కొన్నారు.ఆర్ సి ఐ ఎక్స్ రోడ్ నుండి ఎయిర్పోర్ట్ హెూటల్ వరకు 32 కోట్ల రూపాయల నిధులతో 2.60 కిలోమీటర్ల 150 ఫీట్ల రోడ్డుకు ఆనాటి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాంక్షన్ ఇవ్వడం జరిగిందని అట్టి పనులకు కూడా నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని ఏ రంగం చూసిన అంతంత గానే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన నడుస్తుంది అని ఈ రంగం పైన కానీ ఏ శాఖ పైన గాని కనీస అవగాహన లేకుండా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ, మరియు బాలాపూర్ మెడికల్ ఆఫీసర్, జల్పల్లి మున్సిపాలిటీ చైర్మన్ మరియు కార్పొరేటర్లు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు భారీగా పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జడ్జిగా ఎంపికైన తేజస్వినికి సన్మానం




కొండ మల్లేపల్లి నవంబర్ 30 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన జడ్జి నూతన గంటి తేజస్విని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు వారి తల్లిదండ్రులు అయినా నూతన గంటి ఈశ్వర్ మంగమ్మ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... మల్లేపల్లి పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తేజస్వి అత్యున్నత హెూదా కలిగిన న్యాయవాది వృత్తిలో జడ్జి పోస్టుకు ఎంపిక కావడం హర్షనీయం అని బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే పట్టుదలతో అత్యున్నత పదవులు పొందుతూ సమాజానికి, సంఘ శ్రేయస్సుకు, తోడ్పడుతూ న్యాయవతిలో చట్టబద్ధతతో ముందుకు వెళ్లి అనివర్గాలకు సేవ చేస్తూ సమాజ సేవలో కూడా ముందుంటూ అందరి మెప్పు పొందాలని కోరారు. భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్క రాచారి, బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ కలాం, ఎక్స్ ఎంపిటిసి నూతన గంటి రఘు, చనగోని శివ గౌడ్, బొడ్డుపల్లి శంకర్, వింజమూరి చంద్రమౌళి, బొడిగె రమేష్ , తోటపల్లి చంద్రకళ, శ్రీను, కోట్ల జగదీష్ ,గోపాలాచారి, జట్టమోని యాదయ్య, బొడిగ శంకర్, బూడిద వెంకటయ్య, ఏరుకొండ సైదులు, కిరణ్ ,ధనమ్మ, శ్రీనివాస చారి, భూతరాజు దాసు, భరత్ ,అనిల్ , పులిజాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాల, వసతి గృహాలను తనిఖీ చేసిన డిఎస్పి, ఇతర అధికారులు





మిర్యాలగూడ, నవంబర్ 30:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ లోని 11 గురుకుల పాఠశాల, కళాశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసినట్టు డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో మండల స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించారని నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పిస్తామని తెలిపారు. మిర్యాలగూడ పట్టణం, మండలంలోని శ్రీనివాస్ నగర్ మహాత్మా గాంధీ పూలే బీసీ గురుకులాల, అవంతిపురం కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణంలోని అశోక్ నగర్ ఎస్సి, ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసినట్టు తెలిపారు. దాదాపు అన్ని సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో కనీస సౌకర్యాలు ఉన్నాయని, ఎస్సి బాలికల వసతి గృహంలో పడుకునేందుకు ఇబ్బంది ఉందని తెలిపారన్నారు. ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో డార్మెటరీ సౌకర్యం లేదని తెలిపారు. వాచ్యతండలోని హాస్టల్ లో తగు విధంగా నీటి సౌకర్యం లేదని విద్యార్థులు చెప్పారని తెలిపారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వార్డెన్లు లేకుండా విద్యార్థిని, విద్యార్థులతో విద్యా బోధన, సౌకర్యాలపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని వారు తెలిపారు. శాంతి భద్రతలు, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అవసరముంటే 100 కు గాని 108కు సమాచారమందిస్తే చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. విద్యాసంస్థల్లో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరామన్నారు. తనిఖీల్లో మిర్యాలగూడ మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, టూ టౌన్ సిఐ పి.నాగార్జున, ఇన్చార్జి ఎంపీడీఓ మాతంగి రమేష్, ఎంఈఓ ఎల్. బాలునాయక్ లున్నారు.




# పాత్రికేయుల సమస్యలపై పోరుకు సన్నద్ధం కావాలి

## టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు

కాప్రా,నవంబరు 30: జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) లక్ష్యమని,సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్యలు పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు.శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమావేశం నాగార్జున నగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు.ఈ సంఘంలో సభ్యులుగా చేరే ప్రతీ జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇక్కడ చిన్న,పెద్ద భేదం లేకుండా ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం,సమానత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు,అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు సాధించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యావత్ జర్నలిస్టులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని ఆయన గుర్తుచేసారు.జిల్లా,మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు.గత ప్రభుత్వం హయాంలో జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగిందని,ఈ ప్రభుత్వంలో సైతం అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలుత్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు.ఇతర జర్నలిస్టు యూనియన్లకు భిన్నంగా ఫెడరేషన్ పనిచేస్తుందని,జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక సంఘం అని అన్నారు.గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని,ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు.జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్,ఎస్ కే సలీమా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్,పటేల్ నర్సింహులు,నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వేంపల్లి పద్మారెడ్డి,మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు యావపురం రవి,కోశాధికారి బెలిదె అశోక్,కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు మల్లేష్, మల్కాజిగిరి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గ నాయకులు వేణు,వెంకట్,రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ నియోజ కవర్గ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ....ఉప్పల్ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గంగి కృష్ణ,కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధి కారిగా నరేష్ లతో పాటు 13 మంది సభ్యులతో ఉప్పల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# ఓయూ క్యాంపస్ అనుబంధ కళాశాలలో స్వచ్ఛత పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలి వీసి ప్రొ. కుమార్ ములుగరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30.... క్యాంపస్, అనుబంధ కళాశాలల్లో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని ఇందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్న ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పిలుపుతో కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రిన్సిపల్ ఆచార్య ఇంద్రకంటి శేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పర్యావరణ, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ రహిత క్యాంపస్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. వాణిజ్య, బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వైస్ ప్రిన్సిపల్ వి. సమున్నత, డీన్ బిజినెస్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ... సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, వాణిజ్య విభాగం డీన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, అధ్యాపకులు ప్రొఫెసర్ వై. జహంగీర్, ప్రొఫెసర్ వి. సుధ, ప్రజాసంబంధాల అధికారి ప్రొఫెసర్ ప్యాట్రిక్, ప్రొఫెసర్ స్మితా సప్రమాణి, ఎ.ఆర్ బాలకృష్ణ సహా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఉద్యోగులు పాల్గొన్నారు. సమాజం లోపర్యావరణాన్ని కాపాడటం, శుభ్రత, పర్యావరణ అవగాహన కోసం సుస్థిర విధానాలు, పద్ధతులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన "ముచ్చర్ల జనార్దన్ రెడ్డి"

## - బీజేపీ రాష్ట్ర నాయకులు.. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ నవంబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన సాటు చిన్న భీమయ్య ఆరోగ్యంతో బాధపడుతున్న మరణించడం జరిగింది.బీజేపీ మండల నాయకుడు రేపని శ్రీనివాస్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు, నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుడు కుటుంబాన్ని పరామర్శించి వారికి తక్షణ ఆర్థిక సహాయం రూ "5000 రూపాయలు అందించడం జరిగింది. వారి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా ఆదుకుంటానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు జుంటుపల్లి ఆంజనేయులు, రామాంజనేయులు, కొండ హనుమంతు బాల స్వామి, కటమోని శివ,బి.శివ వెంకయ్య తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాట కార్యక్రమం:

- బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, భారత జాగృతి నాయకుడు దారమోని గణేష్,
- ప్రజా పాలనలో గురుకుల పాఠశాలలు సందర్శించడానికి అనుమతుల నిరాకరించడం సిగ్గుచేటు
- ఇందిరమ్మ రాజ్యంలో గురుకులాల సమస్యలను గాలికి వదిలేశారు- సిద్ధమోని నరేష్ గౌడ్,




కల్వకుర్తి నవంబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, టఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ ఆదేశాల మేరకు ఈ రోజు కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించడం కోసం వెళ్లిన బిఆర్ఎస్వి నాయకులను గేటు వద్దే ఆపి లోపలికి అనుమతి లేదంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు సిబ్బంది గేటుకు తాళం వేసి పై అధికారుల ఆదేశాలు ఉండాలని, సెక్రెటరీ అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించేది లేదంటూ వాగ్వాదం చేయడం జరిగింది. దీంతో బిఆర్ఎస్వి నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న గురుకుల పాఠశాలలో సరైన వసతులు కల్పించలేకపోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందిందని. అదేవిధంగా వరుస గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని రేవంత్ సర్కారుపై కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులు మడ్డి పడ్డారు.ఇందిరమ్మ రాజ్యంలో అంటూనే విద్యార్థి నాయకులను కనీసం విద్యారంగ సమస్యలను మరియు విద్యార్థులని కలుసుకోవడానికి కూడా అనుమతించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునే కనీస హక్కు గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు లేదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ బిఆర్ఎస్వి అధ్యక్షుడు సిద్ధమోని నరేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వతాలు గౌడ్, కృష్ణ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే: ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మహేశ్వరం నియోజకవర్గంలో రూ.69 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**బిఆర్ఎస్ హయాంలో ఒక్క గ్రూప్స్ 1 నోటిఫికేషన్ ఇవ్వలేదు**

**ఫోర్త్, పార్మాసిటీలతో అపార ఉపాధి, ఉద్యోగ అవకాశాలు: కెఎల్ఆర్**



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 30 : ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన... సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు ఐటీ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.ఇవాళ మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు.ఐడంగ్ పేట్ ఆర్సిఐ రోడ్ : ?32 కోట్లు తుక్కుగూడలో: ?15.74 కోట్లునేదునూరు పిఆర్ రోడ్డు : ? 17కోట్లు యూపిహెచ్సి 3 ఆస్పత్రులు: ఒక్కో దావఖానాకు.. ?1.43కోట్లు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పేదల సంక్షేమం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు.ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని... దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అధికార యంత్రాంగం కొనుగోళ్లు చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.పార్టీలకు అతీతంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని కిచ్చెన్నగారు తెలిపారు.కందుకూరు మండల ఫోర్త్ సిటీలో భవిష్యత్ అవసరాలను తగ్గట్టు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు.కొత్త పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని కెఎల్ఆర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఘనంగా వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 ట్రోఫీ, పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం వార్త మిర్రర్ వైజాగ్ జర్నలిస్టు ఫోరంలో నేడు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఏమేల్యే వంశీ కృష్ణ యాదవ్, జాతీయ జర్నలిస్టుల సంఘాల కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 ట్రోఫీ, పోస్టర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టులు నిరంతరం వార్తల సేకరణలో మునిగి ఉన్న జర్నలిస్టులకు ఆట విడుపు కొరకు ఈ క్రీడాలను ప్రతి సంవత్సరం నిర్వహిచడం జరుగుతుంది, ట్రోఫీ మరియు పోస్టర్ ఆవిష్కరించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ ఏమేల్యే వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల కొరకు జరిగే ఈ క్రికెట్ టోర్నీలో క్రీడా స్ఫూర్తి అనుభవం ఉన్న క్రీడాకారులు అందరూ పాల్గొని వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 విజయవంతం చెయ్యాలి అని కోరారు. వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 డిశంబర్ 16 నుండి 22 వరకు విశాఖ నగరపాలక సంస్థ ఇందిరాప్రియదర్శిని స్టేడియం నిరావహిస్తున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కల్గిన జర్నలిస్టు క్రీడాకారులు డిశంబర్ 7 వ తేదీ లోపు తమ టీం జాబితాలను నిర్వాహులకు అందించాలి. మీడియా క్రికెట్ టోర్నీ 2024 ట్రోఫీ, పోస్టర్ ఆవిష్కరణలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ గాజుల గురు ప్రసాద్ రావు, సూర్య ప్రకాశ్ రెడ్డి, కె. మదన్, అమిత్ లతో పాటు నారాయణ రావు, దేవ త్రినాధ్, తదితరులు పాల్గోన్నారు.పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, క్రీడా కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో, క్రికెట్ టోర్నీ విజయవంతంగా జరగడానికి అవసరమైన ఏర్పాట్లపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జర్నలిస్టుల మధ్య స్నేహ పూరిత వాతావరణం సృష్టించడం మరియు సమాజానికి స్పష్టమైన సందేశాలను చెలామణీ చేయడం లక్ష్యం అని అవగతమైంది. అంతేకాకుండా, టోర్నీలో పాల్గొనాల్సిన తదుపరి కాల పరిమాణాలపై కూడా సమీక్ష జరిగింది. జట్టుల అంకితభావంతో పాటు, క్రీడా నైతికత మరియు టోర్నీలో ఆటగాళ్లు మరియు అభిమానులు కాపాడాల్సిన ముఖ్యమైన బంధాలను మెదలించడం మరువలేని ముఖ్యాంశాలుగా అయింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాజుల గురు ప్రసాద్ రావు మాట్లాడుతూ, "క్రీడల ద్వారా బంధం పెరగడమే కాదు, వ్యవహారంలో అనేక మార్పులు సృష్టించగలది" అని తెలిపారు. మరొకరు సూర్య ప్రకాశ్ రెడ్డి "ఈ క్రికెట్ టోర్నీ మా జర్నలిస్టు లో ఉన్న ఒత్తిడిని తొలగించే ఒక మంచి మార్గమని" వ్యాఖ్యానించారు.ఈ విధంగా, వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ 2024 విజయం మరియు ప్రకాశవంతమైన క్రీడా ఉత్సవంగా మారాలని అభిప్రాయపడుతూ, కొత్త ఉత్సాహం కనిపించింది అని తేలిపారు .

# కార్యకర్త మెడికల్ ఖర్చులకు రూ. 10,000 సాయం చేసిన "వాసుపల్లి"



విశాఖపట్నం వార్త మిర్రర్ కూటమిదంతా పబ్లిసిటీ పాలన మాత్రమేత్వరలో ప్రజల్లోకి రానున్న జగనన్నమాజీ ఎమ్మెల్యే దాతృత్వం పై ప్రశంసలులి రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన ఓ యువకుడికి రూ. 10, 000 ఆర్థిక సాయం చేసి మాజీ లిఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. 37 వార్డ్ వైసిపి అధ్యక్షుడు నోళ్ల పోతుస్వామి కుమారుడు నోళ్ల చంటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఉపాధి కోల్పోయి ఇంటిలోనే అంటున్న ఆయనకు మెడికల్ ఖర్చులకు రూ. 10,000 నగదును శనివారం ఉదయం ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు. జరిగిన ప్రమాదాన్ని అడిగి తెలుసుకుని బాధితుడిని పరామర్శించారు. దక్షిణ నియోజకవర్గంలో ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ సాయంమందిస్తున్న వాసుపల్లి సేవల పట్ల పలువురు ప్రశంసలు అందజేస్తున్నారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రజల అవసరాలు, అభివృద్ధి అందించిన జగన్మోహన్ రెడ్డి చేసిన మేలు ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల వారికి తోడుగా జగనన్న త్వరలో ప్రజల్లోకి వస్తున్నారని వాసుపల్లి తెలిపారు. సూపర్ సిక్స్ లో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేకపోతున్నారన్నారు. కూటమి పాలనలో పబ్లిసిటీ ఎక్కువ.. పాలన తక్కువ అని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ అంటూ ప్రచారాలు చేసుకొని మభ్య పెట్టారన్నారు. అర్హుల ఎకౌంట్లో గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని ఆరోపించారు. ఏమీ చేయలేక ప్రజలు జగనన్న కోసమే మళ్లీ ఎదురుచూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 27 వార్డు అధ్యక్షులు సర్వేశ్వర్ రెడ్డి, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాలరావు, 33 వార్డు అధ్యక్షులు ముత్త బత్తుల రమేష్, కలింగ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వేణు, సూర్య, మహేష్, గనగల రామరాజు, చింతకాయల వాసు, ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15న సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి




వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 30 యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డిసెంబర్ 15న జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. శనివారం చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ అనేక ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15 16 17 తేదీలలో ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నాయని ఈ సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల పట్టణ కేంద్రంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా మహాసభల బహిరంగ సభ ప్రచారం మహాసభలను జయప్రదం చేయాలి.ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై నిరంతరం సిపిఎం చేసిన కార్యక్రమాలు ప్రజలు గుర్తు చేసుకుని సిపిఎం పార్టీకి విరాళాలు అందిస్తున్నారని వారు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్థానికంగా అనేక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహించి సమస్యల పరిష్కారం సాధించిన ఘనత పార్టీకి ఉందని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకం అవుతూ వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో సిపిఎం ముందుందని వారు అన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సిపిఎం మూడవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15న జరుగు గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, దోడ యాదిరెడ్డి, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, బోద భాగ్య, గంటేపాక శివ, రాగిరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, బత్తుల దాసు.



# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 30:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామంలో మహా అయ్యప్ప పడిపూజ గూడ యాదగిరి ఇంట్లో పుట్టపాక గురుస్వాములు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఈ పూజలో గురుస్వామి గంజి గణేష్. సోనబోయిన ఐలయ్య కర్నాటి నరసింహ. బొల్లపల్లి వెంకటేష్. చిలువేరు జంగయ్య దూసర వెంకటేష్ గౌడ్ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం వార్త మిర్రర్ బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. ఈ నెల 02వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమలతో అభిషేకం నిర్వహించి, అమ్మవారికి హారతి ఇచ్చారు. దేవస్థానం అధికారులు మేళతాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు

## ప్రముఖ వ్యాపారవేత్త బద్దం ధనుంజయ్ గౌడ్

## పుట్టినరోజు సందర్భంగా మనవళ్లు మనవరాలతో సరదాగా.

## - పుట్టినరోజు వేడుకల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి: బద్దం



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశిష్ట సేవా భూషణ్, బద్దం ధనుంజయ్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో నాగోల్ లోని పలు ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సభ్యులతో, మనవాళ్లు మనవరాళ్లతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల్లో కుటుంబ సభ్యులతో, మిత్రులతో సరదాగా గడపాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని తెలిపారు. నేటి యువత పుట్టినరోజు వేడుకల్ని దుబారా ఖర్చులతో మత్తు పానీయాలను సేవిస్తూ ఎంజాయ్ చేయడం కరెక్ట్ కాదని తెలిపారు, పుట్టినరోజు వేడుకలలో సేవా కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు



# కిష్టంపేట లో ఘనంగా అయ్యప్ప పడి పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో శని వారం రోజున చల్ల భూమగౌడ్ కుమారుడు చల్ల వేణు స్వామి ఇంట్లో అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో పడి పూజ వైభవంగా జరిగింది. ముందుగా గణపతి, కుమారస్వామి, మెట్ల పూజలను జరిపించారు. అయ్యప్ప స్వామి పూజ అనంతరం విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభిషేకాలను చేశారు. మహా మంగళహారతితో పూజ కార్యక్రమా న్ని ముగించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆలపించిన గీతాలతో మారుమోగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, స్వాములు మోరపు శంకరయ్య స్వామి, లక్ష్మారెడ్డి స్వామి,మాణికంఠ స్వామి, జానా గంగాధర్ స్వామి, కోమాకుల రవితేజ స్వామి, అయ్యప్ప స్వాములు, నాయకులు చల్ల కిష్టగౌడ్, ప్రణయ్, చల్ల నారాయణ, సిరిపురపు సురేష్, సాయగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న 104 సిబ్బంది

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 30

చౌటుప్పల్ లో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు 16 సంవత్సరాలుగా పొరుగు సేవల పద్ధతిలో 104 సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన కొప్పోలు రమేష్ జూలై మాసంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందుతూ గుండెపోటుతో మరణించాడు. అతనికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నందున ఇచ్చిన మాట ప్రకారం చౌటుప్పల్ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్. యశోద కార్యాలయ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది రాష్ట్రస్థాయి 104 సిబ్బంది కలసి అందించిన ఆర్థిక సహాయాన్ని రమేష్ పిల్లల పేరుపై స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ 1,50,000 రూపాయలు వారి భార్య సునీతకు ఇన్సూరెన్స్ చేయడం జరిగినది. ఫిక్స్ డిపాజిట్ సంబంధించిన బాండ్ పేపర్లను అందిస్తూ , రమేష్ అకాల మరణంతో నాడు యశోద మేడం పిలుపు మేరకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరియు104 ఉద్యోగ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ సునీతకు ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వైద్యాధికారి డాక్టర్ కాటమరాజు,ఆరోగ్య విశ్లేషణ అవగాహన అధికారి వసంత,104 సిబ్బంది మహేష్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.